**పత్రికాప్రకటన** **కాకినాడ, సెప్టెంబర్ 21, 2019.**

పచ్చదనం - పరిశుభ్రత లో భాగంగా ప్రతి కార్యాలయంలో పరిసరాల పరిశుభ్రత ఉండే విధంగా అధికారులు ,సిబ్బంది పని చేయాలని కలెక్టర్ డి .మురళీధర్రెడ్డి తెలిపారు.

శనివారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో కలెక్టర్ డి .మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా చాలా ముఖ్యమన్నారు. పనిచేసేచోట మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ఎంతైనా అవసరం ఉందన్నారు. ప్రతి నెల మూడవ శనివారం ప్రతి ఉద్యోగి ఈ కార్యక్రమంలో పాల్గొని తమ తమ కార్యాలయంలోని రికార్డులను సక్రమ పద్ధతిలో ఉంచుకోవడంతో పాటు ఆవరణలో ఉన్న చెత్తాచెదారం, పిచ్చిమొక్కలు తొలగించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మురళీధర్ రెడ్డి జాయింట్ కలెక్టర్-2 జి. రాజకుమారిలతో కలిసి కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో స్వయంగా చెత్తా,చెదారం తొలగించారు.

ఈ కార్యక్రమంలో కలెక్టరేట్లోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొని ఆవరణలోని పచ్చదనం - పరిశుభ్రత కార్యక్రమంలోపాల్గొన్నారు.

**పత్రికాప్రకటన** **కాకినాడ, సెప్టెంబర్ 21, 2019.**

**ముఖ్యమంత్రి పర్యటనకు విస్తృత ఏర్పాట్లు**

అక్టోబర్ 2వ తేదీన రాష్ట్ర స్థాయిలో గ్రామ సచివాలయాలు ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కరప గ్రామం రానున్న దృష్ట్యా అవసరమైన ఏర్పాట్లను విస్తృత స్థాయిలో చేపట్టాలని కలెక్టర్ డి.మురళీధర్ రెడ్డి సూచించారు.

శనివారం కలెక్టరేట్ ని స్పందన హాల్ లో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అక్టోబర్ 2వ తేదీ ఉదయం 9:50 నిమిషాలకు కరప గ్రామంలోని గ్రామ సచివాలయం ప్రారంభిస్తారన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పైలాన్ ఆవిష్కరిస్తారని, సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారన్నారు.

అదే రోజు జిల్లాలోని ప్రతి మండలం, మున్సిపాలిటీల్లో ఒక గ్రామ, వార్డు సచివాలయాలు ప్రారంభించడానికి అవసరమైన ఏర్పాటు చేయాలన్నారు. గ్రామ సచివాలయంలో బియ్యం పంపిణీ, రుణ అర్హత కార్డులు, పింఛను అందించే ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా గ్రామ సచివాలయాలు ఏర్పాట్లు జరగాలన్నారు.

ఈ సందర్భంగా ఆ గ్రామంలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి డిస్ ప్లే బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామ సచివాలయ సిబ్బంది నియామకం పూర్తి పారదర్శకతతో నియమ నిబంధనల ప్రకారం జరపాలని ఈ నియామకాలకు సంబంధించి నిర్దేశించిన ప్రాంతంలో ధృవపత్రాల పరిశీలనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ పరిశీలన కేంద్రాల వద్ద అభ్యర్థులకు మంచి నీరు, ఇతర ఏర్పాట్లు చేయాలన్నారు.

జిల్లా పరిషత్ సీఈవో ఎం.జ్యోతి మాట్లాడుతూ గ్రామ సచివాలయ సిబ్బంది నియామకానికి ధ్రువపత్రాల పరిశీలన ఈ నెల 24, 25 తేదీల్లో చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ నియామకాలు ఎంపికయిన అభ్యర్థులు తమ సర్టిఫికెట్లను వెబ్సైట్లో అప్లోడ్ చేయటంతోపాటు ధ్రువీకరించిన రెండు సెట్లు జిరాక్స్ కాపీలు రెండు ఫోటోలు మరియు ఒరిజినల్ డాక్యుమెంట్స్ తో ఈ పరిశీలనకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. అభ్యర్థులకు అవసరమైన సమాచారం అందించడానికి జిల్లా పరిషత్ లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

జిల్లాలో మున్సిపల్ వార్డులకు 1800 మంది అభ్యర్థులని ఎంపిక చేస్తారని, వీరి ధృవపత్రాల పరిశీలన కూడా రెండు రోజుల్లో పూర్తి చేయడం జరుగుతుందని కాకినాడ మున్సిపల్ కమిషనర్ కె.రమేష్ తెలిపారు.

ఈ నెల 23వ తేదీ జరిగే పాఠశాల విద్యా కమిటీల ఎన్నికలు కూడా నియమనిబంధనలు మేర ప్రశాంతంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.

సమావేశంలో జాయింట్ కలక్టర్ జి.లక్ష్మీశ. జిల్లా ఎస్పీ అద్నాన్ నయిమ్ అస్మి, జేసి-2 జి.రాజకుమారి కాకినాడ ఆర్డీవో చిన్నికృష్ణ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ( సమాచార శాఖ చే జారీ )